


# విజయభాను

45 వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 24-04-2022 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 185 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## సామాజిక బాధ్యతతో జాబ్ మేళాలు

- దేశంలో నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు నిర్వహించే ఏకైక పార్టీ వైఎస్ఆర్‌సీపీ
- యువత అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

- ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి







విశాఖపట్నం (విజయభాను న్యూస్) :
రాష్ట్రంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న ఏ ఒక్కరూ నిరుద్యోగిగా ఉండకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని, జాబ్ మేళాలు నిర్వహణ నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవ మందిరంలో వైఎస్ఆర్ జాబ్ మేళాను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, ఇతర ప్రముఖులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి విజయసాయి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం పూర్తిగా నిర్మూలించి యువతకు బంగారు భవిష్యత్ అందించాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయం మేరకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున జాబ్ మేళాలు నిర్వహిస్తోందని అన్నారు. అటు ప్రభుత్వపరంగా ఇటు ప్రైవేటుపరంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితాలలో వెలుగులు చూడాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని చెప్పారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థను రూపొందించి రాష్ట్రంలో 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇటీవల తిరుపతిలో నిర్వహించిన మొదటి జాబ్ లో వివిధ ప్రైవేటు కంపెనీలలో 7500పైగా ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. శని, ఆదివారాల్లో విశాఖపట్నంలో నిర్వహించబడుతున్న జాబ్ మేళాలో 208 కంపెనీలు పాల్గొంటున్నాయని, 24వేల వరకు ఉద్యోగాలు భర్తీ కానున్నాయని అన్నారు. రిజిస్టర్ చేసుకున్న యువత వారి వారి అర్హతలను బట్టి ఇష్టపడ్డ రంగంలో కంపెనీ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. యువత జ్యోతి వంటిదని, అది దేశానికి వెలుగునిస్తుందని, యువత అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. 208 కంపెనీలు యూనివర్సిటీలోని వివిధ బ్లాకులలోని 208 భవనాలలో ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నాయని, ఆయా కంపెనీలకు సంబంధించిన మొత్తం వివరాలు, ఆయా భవనాల ముందు డిస్ప్లే బోర్డులు పెట్టడం జరిగిందని అన్నారు. అభ్యర్థులు సులభంగా గుర్తించేందుకు క్యూఆర్ కోడ్ సదుపాయం కల్పించడం జరిగిందని చెప్పారు. మొత్తం 9 బ్లాకులలో నిర్వహిస్తున్న మేళాలో ఉద్యోగుల ఎంపికకు సంబంధించి ఆయా బ్లాకుల వద్ద హెల్ప్ డెస్క్ లు, కియోస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటితో పాటు 850 మంది వలంటీలర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఎంపిక కాబడ్డ అభ్యర్థులకు అదే రోజు సాయంత్రం తరువాయి 2లో..



### కష్టాల్లో ఉన్నవారంతా నా సొంతవాళ్లే..
## నేనెవరికీ దత్తతగా వెళ్లను

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**



చింతలపూడి: ఆంధ్రప్రదేశ్‌లో కౌలు రైతులను ఆదుకునేవారు లేకుండా పోయారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలని.. వారికి అండగా ఉండాలని పవన్ డిమాండ్ చేశారు. కౌలు రైతులు అధిక వడ్డీకి అప్పు తీసుకుంటున్నారని.. ఆ అప్పు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 80 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని.. ఇప్పటివరకు 3 వేలకుపైగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో నిర్వహించిన జనసేన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. నేను ఒక్కొక్క మెట్టు ఎక్కాలనుకునేవాడిని... "కౌలు రైతుల సమస్యలను వైకాపా ప్రభుత్వం సృష్టించిందని తరువాయి 2లో..

## పర్యావరణంలో 4 స్టార్ రేటింగ్

- పర్యావరణానికి పెద్ద పేట
- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు ఆయన చాంబర్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో గుజరాత్ లోని సూరత్ నగరంలో నిర్వహించిన "స్మార్ట్ సిటీ స్మార్ట్ కార్పొరేషన్" సదస్సులో పాల్గొనడం జరిగిందని, పర్యావరణంలో "స్మార్ట్ సిటీ అసెస్మెంట్ ఫ్రేమ్ వర్క్ 2.0"లో తరువాయి 2లో..



# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించండి : సిఐటియు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యురు మండలం డౌనూరు పంచాయతీ బచ్చింత గ్రామం ఉపాది వేతన దారుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు వై.అప్పల నాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాది పనిని రెండు పూటలా కాకుండా ఒక్క పూట పని చేయించాలని, కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, వేసవి అలవెన్స్ లు ఇవాలని, పాత బకాయలు వెంటనే చెల్లించాలని, పని ప్రదేశంలో మంచి నీరు, మజ్జిగ వంటి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఉపాది నిధులు కేంద్ర ప్రభుత్వం పెంచాలని, ఉపాది వేతనదారులు (కూలీలు )అందరూ ఐక్యంగా పోరాటం ద్వారా మన సమస్యలు పరిస్కారం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేటు పాంగి రాజులమ్మ, వేతన దారులు పాంగి శ్రీను, పాంగి నాగరాజు, బాబురావు, మోహన్, వంతల శ్రీరాములు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఎం పి లావు కృష్ణదేవరాయలు కు ఘన స్వాగతం



గాజువాక :(విజయభాను న్యూస్ ): హిందూస్థాన్ షిప్ యార్డ్ గుర్తింపు యూనియన్ వై ఎస్ ఆర్ టి యు సి ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలుకు శనివారం విమానాశ్రయం లో ఘనంగా స్వాగతం తెలిపారు.25వ తేదీన పార్లమెంట్ కమిటీ షిప్ యార్డ్ సందర్శనకు వస్తున్న నేపథ్యంలో షిప్ యార్డ్ లో ఉన్న సమస్యలపై ప్రస్థావిస్తూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఎల్ అండ్ ఎం సీరీస్ ఉద్యోగుల రెగ్యులర్ విషయం, షిప్ యార్డ్ కు ఆర్డర్లు వచ్చేలా కృషిచేయాలని వినతిపత్రం అందజేశారు. ఎంపీ సానుకూలంగా స్పందించి సోమవారం యార్డ్ సందర్శనకు వచ్చినప్పుడు షిప్ యార్డ్ ఉన్నతాదికరులతో మాట్లాడి సమస్య పరిస్కారంనకు కృషి చేద్దాం అని హామీ ఇచ్చారు.ఎంపీ ని కలిసినవారిలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి రమణమూర్తి, అధ్యక్షులు చంటిబాబు, గౌరవ అధ్యక్షులు రమణమూర్తి, యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ధరిత్రీ దినోత్సవం సందర్భంగా మిషన్ టు జీరో

విశాఖపట్నం: ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని మిషన్ టు జీరో పేరుతో బిరా నైంటీ వన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్టు ఆ సంస్థ ఉపాధ్యక్షుడు అంకుర్ జైన్ తెలిపారు. 2025 నాటికి పర్యావరణ పరంగా సున్నా కార్బన్ ఉద్గారాలు లక్ష్యంగా ప్రముఖ బీర్ ఉత్పాదన సంస్థ బిరా నైంటీ వన్ పని చేస్తుందన్నారు. ఈ మేరకు తాము రూపొందించిన నూతన ప్రత్యేక కార్యక్రమం ధరిత్రీ దినోత్సవం 2022 వేళ మిషన్ టు జీరో నెట్ జీరో కార్బన్ ఉద్గారాలకు మార్గం చూపిస్తుందన్నారు. భూగోళంపై ప్రకృతి అనుకూలమైన బీర్స్ బ్రూవింగ్ మొట్టమొదటి నెట్ జీరో బీర్ కంపెనీగా నిలువాలనే తాము ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.

# నేడు పెద్దలబుడులో గ్రామసభ



అరకులోయ (విజయ భానున్యూస్) పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పెదలబుడు పంచాయతీ పరిధిలో గల గ్రామ సచివాలయం -2లో గ్రామ సభ నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ పెట్టేలి. దాసు బాబు శనివారం తెలిపారు. గ్రామస్తులంతా ఈ సభకు హాజరు కావాలని కోరారు. గ్రామ సభకు హాజరయ్యేలా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు ఆయన సూచించారు. ప్రజలంతా హాజరై తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయవచ్చునని ఈ సందర్భంగా సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఎల్‌బీ కిరణ్ ,త్రినాథ్, సీమోన్, ఎంపీటీసీ భీమరాజు , పంచాయతీ కార్యదర్శి శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో అర్ధ సైనిక్ క్యాంటీన్ ప్రారంభం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : వినియోగదారులకు నాణ్యమైన సరకులు అందించేలా అర్ధ సైనిక్ క్యాంటీన్ ఏర్పాటు చేయడం అభినందనీ యమని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. శనివారం అచ్చుతాపురంలో కరెంట్ ఆఫీస్ ఎదురుగా డిఫెన్స్ వారి అర్ధ సైనిక్ క్యాంటీన్ ను సర్పంచ్ చేతులు మీదగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఒరుపుల ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ స్టోర్ లో లభించే అన్ని రకాల వస్తువులు పైన 10 నుంచి 40 శాతం డిస్కౌంట్ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చోడిపల్లి అప్పారావు , మేరుగు అప్పలనాయుడు, సూరాడ దేముడు , బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి యువకుడు మృతి



అరకులోయ (విజయభాను న్యూస్) మండలంలోని మాడగడ పంచాయతీ పరిధిలోకి వచ్చే. మెచ్చ గూడా గ్రామానికి చెందిన పెట్టాలి రమేష్ కుమార్ 20 శనివారం కురిసిన భారీ వర్షానికి ఉరుములు మెరుపులతో ఆకస్మాత్తుగా కురిసిన భారీ వర్షాలతో పాటు పిడుగు పడటంతో యువకులు అక్కడికక్కడే మృతిచెందాడు క్షతగాత్రులను అరకులోయ ఏరియా ఆస్పత్రికి తరలించారు తదుపరి చర్యలు వివరాలు తెలియవలసి ఉంది.

# రహధారులకు నిధులు మంజూరు చేయాలి

**రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర ని కలిసి అభినందనలు తెలిపిన అనంతగిరి మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు శెట్టినీలవేణి**





అనంతగిరి విజయభాను న్యూస్ : మండలంలోని వివిధ సమస్యలను మంత్రి దృష్టి కి తీసుకువెల్లిన అనంతగిరి ఎంపీపీ శెట్టినీలవేణి, మండలంలోని వివిద రహధారులకు నిధులు మంజూరుచేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొరని ఆమె కోరారు ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా సాలూరులో తన స్వగృహంలో శనివారం మంత్రి కి కలసి శుభాకాంక్షలు తెలిపారు. గరుగుబిల్లి ఆంధ్రహదారుల మధ్య వంతెనలు పూర్తి చేయాలని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది .గ్రామాల్లో సిసి రోడ్లు మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన్ని కోరారు.సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి రాజన్న దొర అరకులోయ ప్రాంతంలో తాను పని చేశానని అక్కడ స్థితిగతులు పై పూర్తి అవగాహన ఉందని గిరిజనుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎమ్మెల్యే లిశెట్టి పాల్గుణ నాయకత్వంలో పార్టీ క్యాడర్ అంతా కలిసికట్టుగా పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించేందుకు ఎంపీపీ, జడ్పీటీసీ లు ఒకే తాటిపై నడవాలని సూచించారు. అధిష్టానం నిర్ణయాన్ని అందరూ గౌరవించి నడుచుకోవాలని అన్నారు . ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ప్రతి కార్యకర్తకు నాయకులకు మంచి భవిష్యత్తు ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గుమ్మకోట సర్పంచ్ అప్పారావు, కోప్షన్ మెంబర్ షేక్ మధీనా, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు

## చిత్రకళా ప్రదర్శన శాలకు అంజి గీసిన చిత్రాలు ఎంపిక

కాట్రేనికోన : కాట్రేనికోన కు చెందిన చిత్రకారుడు అంజి ఆకొండి గీసిన ఫోక్ డివోషన్ మరియు రైడింగ్ ది పాస్ట్ టు ప్రెజెంట్ చిత్రాలు ఈ నెల హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియం లో గల చిత్రకళ ప్రదర్శనశాల నందు ప్రదర్శనకు ఎంపికైనవి. ఈ ప్రదర్శనలో పలు రాష్ట్రాలనుండి సుమారు 50 మంది చిత్రకారులు గీసిన చిత్రాలను ఈ నెల 25వ తారీఖు నుండి మే 1 వ తారీఖు వరకు ప్రదర్శనగా ఉంచబడతాయి అని చిత్రకారుడు అంజి ఆకొండి తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సాలర్జంగ్ మ్యూజియం డైరెక్టర్ నాగేంద్రరెడ్డి, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ ప్రెసిడెంట్ రమణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.





మొదటి పేజీ తరువాయి

# సామాజిక బాధ్యతతో జాబ్ మేళాలు



స్నాతకోత్సవ మందిరంలో నియామక పత్రాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విశాఖపట్నం జాబ్ మేళాకు మొత్తం 77వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని, అవసరమైతే జాబ్ మేళాను సోమవారం వరకు పొడిగిస్తామని, నిరుద్యోగులు అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

### నైతిక విలువులు పరిరక్షించాల్సిన బాధ్యత యువతదే

నానాటికీ పతనమైపోతున్న నైతిక విలువులు పరిరక్షించే బాధ్యత నేటి యువతరం పై ఉందని విజయసాయిరెడ్డి పిలుపు నిచ్చారు. వారసత్వ సంపదగా తరువాత తరాల వారికి అందించాల్సిన బాధ్యత కూడా యువతపై ఉందన్నారు. యువత ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని, కృషి, పట్టుదల, నిజాయితీ, అత్మవిశ్వాసం, నిబద్దత ప్రతి రంగంలోనూ విజయం సాధించేందుకు అవసరమని అన్నారు. ఈ సందర్భంగా బ్రిటన్ మాజీ అధ్యక్షుడు విన్ స్టన్ చర్చిల్ విజయాన్ని ఉద్దేశించి చెప్పిన మాటలను గుర్తుచేసారు. విజయం అంతిమం కాదని, పరాజయం ప్రాణాంతకం కాదని, నిరంతరం సాధనతో విజయం సొంతమని అన్నారు. ఒక్కో అభ్యర్థి నాలుగు, ఐదు కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని, ఉద్యోగాలకు ఎంపిక కాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, జాబ్ మేళాలు నిరతంరంగా నిర్వహించబడుతూనే ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఏయూ విసి ప్రసాద్, రెడ్డి, మిలీనియం శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ, జివిఎంసి, ఇతర ప్రభుత్వ శాఖలకు కృతజ్ఞతలు తెలిపారు.

### గుంటూరు జాబ్ మేళా ఒక వారం వాయిదా

ఏప్రిల్ 30, మే1 లలో గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఒక వారం పాటు వాయిదా పడినట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన కారణంగా జాబ్ మేళా ఒక వారం పాటు వాయిదా వేసినట్లు వెల్లడించారు.

### ముఖ్యమంత్రి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు
### మంత్రి గుడివాడ అమర్నాథ్

అంతకు ముందు పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్దికి పెద్దపీట వేస్తున్నారని, యువతకు ఉద్యోగాల కల్పించాలనే లక్ష్యంతో సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసారని, ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు కల్పించాలని వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాల్ని యువత వినియోగించుకోవాలని కోరారు. జాబ్ మేళా ప్రారంభానికి ముందు ఏయు రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గల దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎంఎల్ఏలు, తిప్పల నాగిరెడ్డి, అదీప్ రాజ్, ఎంఎల్సీలు వంశీ కృష్ణ శ్రీనివాస్, వరుదు కళ్యాణి, జివిఎంసి మేయర్ గొలగాని వెంకట హరికుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుబద్ర, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి, మిలీనియం శ్రీధర్ రెడ్డి, నెడ్ క్యాప్ చైర్మన్ కేకేరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ,మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పర్యావరణంలో 4 స్టార్ రేటింగ్

విశాఖకు "4 స్టార్ రేటింగ్" వచ్చిందన్నారు. పర్యావరణంలో సూరత్ సిటీ కూడా మనతో పాటు పోటీ పడుతుందని, అక్కడ అవలంబిస్తున్న పద్ధతులను ప్రజలలో పర్యావరణంపై అవగాహన చాల బాగున్నదని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మోటార్ వాహనాల వినియోగాన్ని తగ్గించి, వారంలో ఒకరోజు విద్యుత్ వాహనాలు, పబ్లిక్ ట్రాన్స్పోర్టేషన్, సైకిల్స్ ను ఉపయోగించడం వలన కొంతవరకు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవాలని తెలిపారు. గ్రీనరీ కొరకు ప్రభుత్వ భావనములన్నియూ గ్రీనరీ కూడిన విధంగా ఏర్పాటుచేసుకోవలసిఉన్నదని తెలిపారు. గ్రీన్ కవరింగ్ బిల్డింగులలో స్వచ్ఛమైన గాలి, వెలుతురు వచ్చే విధంగా ఏర్పాటు ఉండాలని, ప్రతి ప్రభుత్వ బిల్డింగులు, అపార్ట్మెంట్లు, గృహ సముదాయాలలోనూ వర్షపు నీరు భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్స్, పార్కుల అభివృద్ధి, విద్యుత్ వాహనాలు ఉపయోగించి, పారిశుద్ధ్యంపై దృష్టి సారించి కొంతవరకు పర్యావరణాన్ని కాపాడగలమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు నగర ప్రజల తోడ్పాటుతో పాటు, వారి సహాయ సహకారం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు.

### కష్టాల్లో ఉన్నవారంతా నా సొంతవాళ్లే..
## నేనెవరికీ దత్తతగా వెళ్లను

నేను చెప్పడం లేదు. కౌలు రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం వల్లే ఈ సమస్యను నేను బయటకు తీసుకొచ్చాను. నిజంగా వైకాపా ఇవాళ కౌలు రైతులకు అండగా ఉంటే నేను రోడ్డు మీదకు రావాల్సిన అవసరం వచ్చేది కాదు. ఈ సభకు పెద్ద ఎత్తున యువత హాజరయ్యారు. మీలో చాలా మంది వైకాపాకు ఓటేశారు. నాపై వ్యక్తిగత ఇష్టం ఉన్నప్పటికీ రాజకీయంగా జగన్‌కు ఓటేశారు. నేను స్వాగతిస్తాను. నేను ఒక్కొక్క మెట్టు ఎక్కాలనుకునేవాడిని. రాత్రికి రాత్రి ఎక్కడికో వెళ్లాలనుకోను. ఇంత బలమైన మెజారిటీ ఇచ్చిన ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. రైతు ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానం.. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. ఇక్కడ కొంత మంది వైకాపా కార్యకర్తలు ఉండే ఉంటారు. వైకాపా అంటే నాకు ఎలాంటి ద్వేషం లేదు. ప్రజల కన్నీళ్లు తుడవకపోతే గ్రామాల్లో ఎందుకండి గ్రామ సచివాలయాలు? జనసేన ఎత్తుకుంటే తప్ప మీకు సమస్య గుర్తుకురాలేదా? ప్రజల కన్నీళ్లు తుడుస్తామని చెప్పిన జగన్ అలా చేయకపోతే మాత్రం గట్టిగా అడుగుతాం"

# మంత్రి గుడివాడ అమర నాథ్ దృష్టికి గంగవరం పోర్ట్ కార్మికుల సమస్యలు



గాజువాక (విజయభాను న్యూస్ ): గంగవరం పోర్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను 64 వ వార్డు వైసీపీ ఇన్ చార్జ్ దర్మాల శ్రీనివాసరావు ఆద్వర్యంలో మంత్రి గుడివాడ అమర్ నాథ్ దృష్టికి తీసుకువెళ్లారు. శనివారం మంత్రి అమర్నాధ్ ను కలిసి గంగవరం పోర్టు కార్మికులు తమ సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా గంగవరం పోర్టు కార్మికులు గత కొన్ని ఏళ్లుగా చాలీ చాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గంగవరం పోర్టు నిర్మాణం సమయంలో ఇచ్చిన ఉపాధి హామీలో కూడా ఇంకా గంగవరం మత్స్య కార్మికులకు న్యాయం జరగలేదని అన్నారు. ఇలా పలు సమస్యలతో గంగవరం పోర్టు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ధర్మాల శ్రీనివాసరావు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ గంగవరం పోర్టు యాజమాన్యంతో మాట్లాడి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి తో చర్చించి, గంగవరం పోర్టు కార్మికులు తో కలిసి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమం లో గంగవరం మత్స్య కారులు, కార్మికులు తది తరులు పాల్గొన్నారు.

# సింహాద్రి నాధున్ని దర్శించుకున్న ఏపీ టూరిజం మంత్రి ఆర్ కే రోజా





సింహాచలం: శ్రీ సింహగిరి సింహాద్రి నాథున్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన టూరిజం మంత్రి గా నియమితులైన ఆర్ కే రోజా శనివారం సాయంత్రం సింహాద్రి నాధున్ని దర్శించుకున్నారు సింహాచలం చేరుకున్న ఆమె కుదేవస్థానం అధికారులు మేల తాళాలు మంగళ వాయిద్యాల నడుమ సాధర స్వాగతం పలుకగా అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ ఆలయంలో పూజలు జరిపారు.

బేడా మండపంలో వైధికులు వేధ ఆశీర్వచనం పలుకగా ఆలయ ఈ ఓ సూర్య కళ స్వామి వారి చిత్ర పటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఐకాన్ - కె.ఎస్.రావు 2022 అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



ఆంధ్రా యూనివర్సిటీ (విజయభాను న్యూస్) : ఆంధ్రా యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ విభాగం మరియు పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించనున్న ఐకాన్ - కె.ఎస్.రావు 2022 అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి గారు వారి చాంబర్ లో

ఆవిష్కరించడం జరిగింది. యూనివర్సిటీ సైన్స్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు స్టాటస్టిక్స్ మరియు ఆపరేషనల్ రీసెర్చ్ రంగాలలో అందించిన విశేష సేవలకు గౌరవార్థంగా నిర్వహించనున్న ఈ సదస్సు రెండు దశలలో జరగనుంది. అవి జూలై 29-30, 2022 తేదీలలో బీడేటా సైన్స్ బీ బిగ్ డేటా ఎనాలసిస్ యూజింగ్ ఆర్&బీ అంశంపై నేషనల్ వర్క్ షాప్, అనంతరం జూలై 31 మరియు ఆగస్టు 01 తేదీలలో నాలెడ్జ్ డిస్కవరీస్ ఆన్ స్టాటిస్టికల్ ఇన్నోవేషన్స్ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఆప్టిమైజేషన్ (ఐకాన్ - కె.ఎస్.రావు) అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. స్టాటిస్టిక్స్ విభాగాధిపతి, పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ హానరరీ డైరెక్టర్ ఆచార్య బి. మునిస్వామి ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించనుండగా, ఇంటర్నేషనల్ ఇండియన్ స్టాటిస్టికల్ అసోసియేషన్ (ఐ.ఐ.ఎస్.ఎ.), ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ స్టాటస్టిక్స్ (ఐ.ఎస్.పి.ఎస్), ఆపరేషనల్ రీసెర్చ్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఓ.ఆర్.ఎస్.ఐ.), సొసైటీ ఆఫ్ స్టాటిస్టిక్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎస్.ఎస్.సి.ఎ.) తదితర సంస్థలు భాగస్వామ్యం కానున్నాయి.

ప్రొఫెసర్. కె. నిరూపమ దేవి, డాక్టర్. ఎల్. వెంకటేశ్వర రావు, కెప్టెన్ ప్రొఫెసర్. ఎన్. రామకృష్ణ, డాక్టర్. ఎ. శ్రీధర్, కె. యోగేంద్ర తదితరులు ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, శాఖ మంత్రి ఆర్.కె.రోజా కలిసిన వై సి పి యూత్ నాయకులు



భీమునిపట్నం (విజయభాను న్యూస్ ) : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, శాఖ మంత్రి ఆర్.కె.రోజా ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బింగి హరికిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్. ప్రభాకర్ నాయుడు, ఉమ్మ మహేశ్వరరావు,ఉమ్మ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతు కుటుంబాలకు అండగా హెరిటేజ్ మేనేజర్ కూండ్రపు శేషు

అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : పాడిరైతు కుటుంబాలకు హెరిటేజ్ డెయిరీ అండగా ఉంటుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు . యలమంచిలి మండలం కొత్తల్లి గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు నాగేశ్వరరావు ఆవు కొన్ని రోజుల కిందట మృతి చెందడంతో ఆయనకు మేనేజర్ కూండ్రపుశేషు 30 వేలు చెక్ ను శనివారం అందజేశారు.

హెరిటేజ్ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడిరైతుకు కృత్రిమ గర్భధారణ రాయితీ పైన రూ. 50 లకు అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ) రాయితీ పై 500 రూపాయలకు చేస్తామన్నారు . అంతేకాకుండా హెరిటేజ్ డెయిరీలో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజంగా మరణిస్తే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాలు సంఘ అధ్యక్షుడు బంధం శీను , పాడి రైతులు గోవిందు , రాజుబాబు , మంగ , వెంకటలక్ష్మి మొదలైన రైతులు పాల్గొన్నారు

## విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా

భీమునిపట్నం : పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే రద్దు చేయాలనీ శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చిట్టివలస విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ సిపిఎం పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.అప్పలనాయుడు, రవ్వ నర్సింగ రావు లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే సామాన్య ప్రజలపై అధిక భారాలు వేసి సామాన్యుడి నడ్డి

విరగ్గొడుతున్నారనీ దానికి తోడు ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు మూడు రెట్లు పెంచి పేద ప్రజలపై మరింత భారం మోపుతున్నారనీ చెప్పారు. ఇప్పటకైనా పెంచిన ఆర్టీసీ,విద్యుత్ ఛార్జీలు తగ్గించాలనీ లేని ఎడల ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ ట్రూ అపు విద్యుత్ చార్జీల పేరిట విద్యుత్ ఛార్జీలు కరెంటు బిల్లులు రెండు మూడు రెట్లు ఈ నెలలో పెరిగాయని ఒకపక్క పెట్రోల్, డీజిల్ ధరలు మరొక పక్క నిత్యావసర ధరలు ఆర్టీసీ ఛార్జీలు జీవీఎంసీ మున్సిపాలిటీ పరిధిలో చెత్త పన్ను ఆస్తిపన్ను పెరిగాయని అన్నారు. పెరిగిన చార్జీలు ధరలు సామాన్య ప్రజలపై పెను భారం గా మారాయని రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కి ప్రజలు సరైన బుద్ధి చెబుతారని చెప్పారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్ వర్మ, దామోదర బాబాజీ, శ్రీను, ప్రవీణ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉక్కు గుర్తింపు యూనియన్ ఎన్నికలు





గాజువాక :(విజయభాను న్యూస్): విశాఖ ఉక్కు కర్మాగారంలో గత కొన్నిరోజులుగా ఉత్కంఠం రేపిన ఉక్కు గుర్తింపు యూనియన్ ఎన్నికల ప్రక్రియ శనివారంతో ముగిసింది. ఉదయం 4గం లకు మొదలయిన పోలింగ్ సాయంత్రం 5గం ల వరకు కొనసాగింది . 9యూనియన్లు పోటీలో పాల్గొనగా సుమారు 14బూత్ లలో 10,589 మంది కార్మికులకు గాను 9822మంది కార్మికులు ఓటు హక్కు ను యూనియన్ ప్రతినిధులతో పాటు కార్మికులు వినియోగించు కున్నారు. ఈ ఎన్నికలో 92.76%ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు . ఇదిలా ఉంటె ఈ ఎన్నికల్లో పోటీ చేసిన యూనియన్ లు ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. జాతీయ కార్మిక యూనియన్ పార్టీ లైన ఎ ఐ టి యు సి , సి ఐ టి యు , ఐ ఎన్ టి యు సి మధ్య జరిగిన త్రిముఖ పోటీ లలో ఐ ఎన్ టి యు సి కూటమికే గెలుపు అవకాశం మెండుగా ఉన్నట్లు కొంతమంది కార్మికులు అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు . అయితే ఫలితాలు మాత్రం ఇంకా వెల్లడించవలసి ఉంది . శనివారం రాత్రికి ఓట్లు లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు .

## రాష్ట్ర వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల భారంగా మారిన సామాన్య ప్రజల బ్రతుకులు : మండల టీడీపీ నాయకులు..




అల్లూరిజిల్లా. (విజయభాను)పెదబయలు మండలం పెదకొడాపల్లి పంచాయితి పెదకొడపల్లి గ్రామంలో అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు విపరీతంగా పెంచిన బస్సు చార్జీలు,విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బాదుడే బాదుడు కార్యక్రమం మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తైసభు త్రినాథ్ ఆద్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో జై టీడీపీ జై జై టీడీపీ అంటూ టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలు,నిత్యావసర ధరలు,ఆర్టీసీ చార్జీలు,చెత్త పన్ను ఇలా అన్ని విధాలుగా విపరీతంగా చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపుతూ సామన్యుడి బతుకు భారం అయ్యేల చేస్తున్నారన్నారు కాబట్టి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు జగన్ రెడ్డి పాలనంతా బాదుడే బాదుడు అంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన చార్జీలు తగ్గించే వరకు కార్యకర్తలు, ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తైసభు త్రినాథ్,మండల ఉపాధ్యక్షుడు పాంగి నాగేశ్వరావు,అరకు పార్లమెంట్ అధ్యక్షుడు కూడ భూషణం,గంపరాయి సర్పంచ్ బొర్గం అప్పారావు,మాజీ ఎంపీటీసీ సింహాచలం, టీడిపి సీనియర్ నాయకులు బత్తిరి రామరావు, తాంగుల మహేష్,కొర్ర కృష్ణారావు,కొర్ర చిట్టిబాబు, కోడా తిరుపతి రావు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.




# 53 సంవత్సరాల వార్షికోత్సవం

## నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో హాజరైన ఎమ్మెల్యే గణేష్, జెడ్పీటీసీ గిరిబాబు, తదితరులు



అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం) : 53 సంవత్సరాల ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందదా యకంగా ఉందని నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ అన్నారు.శనివారం కళాశాలలో విభిన్న ప్రతిభగల ఐదుగురు విద్యార్థులకు ప్రత్యేకంగా సన్మానం చేసి ఘనపరిచారు. మాజీ లైన్స్ క్లబ్ గవర్నర్ సుమారు 12 లక్షల రూపాయలతో లైబ్రరీ ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు. గతంలోనే మూడు లక్షల రూపాయల పుస్తకాలను కళాశాలకు అందజేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. కళాశాల కు అవసరమైన మరుగుదొడ్లు ప్రహరీ గోడను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే కళాశాలకు అవసరమైన మరుగుదొడ్లు మంచినీరు ఫ్యాన్లు పెయింటింగ్ అన్నీ తమ నాయకులు సహకారంతో పూర్తిచేశామని గుర్తించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాఘవేంద్ర రావు గొలుగొండ జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు ను ఘనంగా సత్కరించారు.



# విజయభాను సంపాదకీయం

## సమరం నుంచి స్వాతంత్ర్యానికి

భారత స్వాతంత్ర్య అమృతోత్సవ సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాం- తొలి శంఖారావం అప్పుడే విన్పించింది. భారత స్వాతంత్ర్యమహోద్యమానికి పదునుపెట్టిన సత్యాగ్రహ సమర శంఖారావాన్ని గాంధీజీ మొదట దక్షిణాఫ్రికాలో వినిపించారు.గాంధీజీ 'సత్యాగ్రహం' పదానికి, ఆ అభేద్య అస్త్రానికి నూటా పదేండ్ల కిందట దక్షిణాఫ్రికాలోనే శ్రీకారం జరుపడం చరిత్రాత్మక విశేషం.

ఈ విశేషాల సంస్మరణ సముచిత రీతిలో ప్రత్యేక సంచికల ప్రచురణతో జరగాలన్న ఆలోచన వచ్చిం ది. అదే సందర్భాన, ఆరేడేండ్ల కిందట, నేను 'సమరం నుంచి స్వాతంత్ర్యానికి' పుస్తకం రాసి ప్రచురించాను. ప్రత్యేక సంచికల ప్రచురణకు సహకారం అర్థిస్తూ అప్పటి జనగామ శాసనసభ్యుడు కాసాని నారాయణ ప్రోత్సాహంతో కొందరు పెద్దల వద్దకు వెళ్లాం. అప్పుడు చాలా కీలకమైన పదవిలో ఉన్న ఒక ఐఏఎస్ ఉన్నతాధికారి 'సారీ, నాకు హైదరాబాద్ గురించి, హైదరాబాద్ స్వాతంత్ర్య పోరాటం గురించి ఏమీ తెలియదు' అన్నాడు. నేను, హైదరాబాద్ సాయుధ పోరాటంలో ఉరిశిక్ష పొందిన మాజీ కామ్రేడ్ నారాయణ ఆశ్చర్యపడ్డాం. ఆ రోజుల్లోనే మరో ఆశ్చర్యకరమైన వార్త ప్రచారంలోకి వచ్చింది. కొంతకాలం జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా వ్యవహరించిన అటల్ బిహారీ వాజపేయి (తర్వాత మూడు పర్యాయాలు ప్రధానిగా ఆయన ప్రమాణ స్వీకారం జరిపారు) భారత పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ మన ఒక ఐఏఎస్ ఉన్నతాధికారికి స్వామి వివేకానందుని గురించి తెలియదని చెప్పి ఆశ్చర్యం కలిగించారు.

అనేక విజ్ఞాన శాస్త్రాలు, విషయాలు అపార పరిశోధనలతో విస్తరించిన ఈ ఆధునిక యుగంలో ఎవరూ సర్వజ్ఞులు కాలేరు. సర్వజ్ఞత సాధించడానికి వినయపూర్వకంగా ప్రయత్నించినవారు, నిరంతరంగా శ్రమించినవారు కొందరు లేకపోలేదు. స్వాతంత్ర్య ఉద్యమ ప్రముఖ నాయకుడు, స్వతంత్ర భారత ప్రథమ ప్రధాని (పదిహేడేండ్లు ఆయన ప్రధాని:1946-64) జవహర్‌లాల్ నెహ్రూ పదకొండు సంవత్సరాల జైలు జీవితంలో మూడు చారిత్రక ఉద్గ్రంథాలు రచించారు. గ్రంథాలయాలు, రిఫరెన్సు గ్రంథాలు ఏవీ అందుబాటులో లేకుండానే, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, రంజన్ పండిట్ వంటి మహా మేధావుల, విజ్ఞాన ఖనుల పాండిత్య ప్రకర్ష మీద ఆధారపడుతూ ఆయన ఈ మూడు గ్రంథాలు రాసారు. ఈ మూడు ఉద్గ్రంథాలు నెహ్రూ సర్వజ్ఞతకు అక్షర ప్రతీకలు కావడం విశేషం. స్వాతంత్ర్య పోరాటాలతో పాటు అక్షర కృషికి కూడా అంకితమైన గాంధీజీ, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్, చక్రవర్తి రాజగోపాలచారి వంటి మహా మేధావుల సహకారం కూడా అప్పుడప్పుడు జవహర్‌లాల్ నెహ్రూకు కారాగారాలలో లభిస్తుండేది.

మొదటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ రాజర్షిగా ప్రసిద్ధి పొందారు. మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త. ఆయన కూడా సారస్వత రంగంలో జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నత స్థానాన్ని ఎప్పుడూ గుర్తించేవాడు. కేంద్ర సాహిత్య అకాడమీ స్థాపన జరిగినప్పుడు మొట్టమొదటి అధ్యక్షుడు జవహర్‌లాల్ అయితే బాగుంటుందని గట్టిగా చెప్పినవాడు సర్వేపల్లి రాధాకృష్ణ. తొమ్మిదవ ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచ ప్రఖ్యాత మేధావి, ఆర్థిక సంస్కర్త. భారత స్వాతంత్ర్య ఉద్యమ సారథి గాంధీజీ, ఆయనకు ప్రేరణ కల్గించిన వివేకానందస్వామి, విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్, స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరులూది ప్రాణం పోసిన బాలగంగాధర తిలక్, గోపాల కృష్ణ గోఖలే, దాదాభాయి నౌరోజీ, సరోజనీనాయుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అరవింద ఘోష్, వల్లభ్‌భాయ్ పటేల్, అంబేద్కర్, మదన్‌మోహన్ మాలవీయ, ఉరిశిక్ష తప్పదని తెలిసిన తర్వాత గూడ జైలు డైరీ రాసి తన విశ్వాసాలను వివరించిన భగత్‌సింగ్ వంటి త్యాగధనులు తరతరాలకు స్మరణీయులు. 1757 నుంచి (అవిభక్త బెంగాల్ ఆక్రమణకు ప్లాసీ యుద్ధం నుంచి) 1946 నావికా తిరుగుబాటు సహా దాదాపు రెండు వందల సంవత్సరాల భారత స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది యోధులు స్వాతంత్ర్య పిపాసతో కావించిన త్యాగాలను స్మరించవలసిన సమయం ఇది. ప్రామాణిక స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను రూపొందించవలసిన తరుణం ఇది. స్వా తంత్ర్య ఉద్యమ చరిత్రను విస్మరించడానికి వీల్లేదు. ఇటీవల అస్సాంలో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రాచీన అస్సాం చరిత్రలోని ఒక రాజును నిన్న మొన్నటి అస్సాం స్వాతంత్ర్య పోరాట యోధుడిగా ప్రస్తావించారట.

# ఎన్టీపిసిలో మెటీరియల్స్ మేనేజ్ మెంట్ డే



పరవాడ : ఎన్టీపిసి సింహాద్రి రీజినల్ లెర్నింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో, ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటీరియల్స్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం బ్రాంచ్‌తో కలిసి మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ డేని శనివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ జిఎమ్ ఒఅండ్ ఎమ్ అర్ కె జేహ ఎన్టీపిసి సింహాద్రి వారు పాల్గొనీ వారుచేతులు మీదగా ప్రారంభించారు. బి రామారావు,సిజిఎమ్ (విపిజి & ఫైనాన్స్) మరియు యస్ గోవిందరాజన్, సిజిఎమ్ సిపిజి-3 ఈ వేడుకకు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపిసి సింహాద్రికి చెందిన ఐఐఎమ్ ఎమ్ సభ్యులు మరియు వైజాగ్ స్టీల్ ప్లాంట్, హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, ఇండియన్ నేవీ, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మొదలైన ఇతర సంస్థలు హాజరయ్యారు. ఐఐఎమ్ ఎమ్ , విశాఖపట్నం బ్రాంచ్ ఛైర్మన్, బి దుర్గా ప్రసాద్ సభకు స్వాగతం పలికి, గురించి వివరించారు. వారు అందించే శాఖ మరియు విద్యా కోర్సుల కార్యకలాపాలు తథితర అంశాలు నిర్వహించారు.ముఖ్య అతిథి ఎస్ హెచ్ అర్ కె ఝా ఏదైనా సంస్థ విజయంలో మెటీరియల్ మేనేజ్‌మెంట్ ఫంక్షన్ పాత్రపై చర్చించారు. మూడు అతిథి ఉపన్యాసాలు ఆర్ ఆర్ పరిదా, ఎన్టీపిసి సింహాద్రి, సిఅర్ డాక్టర్ బిశ్వజిత్ దేబ్‌నాథ్, ఇండియన్ నేవీ మరియు ఎస్ హెచ్ పిఎమ్ బాలాజీ, తోషిబా గ్రూప్ ఈ సంవత్సరం ఇతివృత్తానికి సంబంధించిన అంశాలపై "ది రిస్క్ అండ్ రెసిలెన్స్ మేనేజ్‌మెంట్ ఇన్ పోస్ట్ పాండమిక్ సప్లై చైన్". ఐఐఎమ్ ఎమ్ సభ్యులకు కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్ల పంపిణీతో కార్యక్రమం ముగిసింది.

# యుటిఎఫ్ ర్యాలీలను అడ్డగించడం అప్రజాస్వామ్యం

అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎస్ రద్దుకై జరుగుతున్న శాంతి యుత ర్యాలీలను పోలీసులు అడ్డగించడం అప్రజాస్వామికమని యుటిఎఫ్ అచ్యుతాపురం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేబాక రవికుమార్ , సబ్బారపు నూకరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 25 తేది వరకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జిల్లాల నుండి శాంతి యుతంగా చేస్తున్న పోరు గర్జన బైక్- జాతా లను పోలీస్ బలగాలను ఉపయోగించి ఎక్కడికక్కడ బైక్ జాతాలను నిలువరించి నాయకులను, కార్యకర్తలను నిర్బంధించడం ద్వారా ఉద్యమాన్ని నిలువరించలేరన్నారు . ఉద్యోగుల, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేయాలన్నారు . ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ




మేరకు తక్షణం సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు .యుటిఎఫ్ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు 25వ.తేదిన ఛలో విజయవాడ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఘనంగా జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం వార్షికోత్సవం

సబ్బవరం : మండలంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ లో విశ్వవిద్యాలయం యొక్క వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాం లో విశ్వవిద్యాలయ మాజీ ప్రొఫెసర్ ఎమ్ లక్ష్మీ పతి రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రో. ఎస్ సూర్య ప్రకాష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఐదవ సంవత్సరం విద్యార్థులకు గూర్చి లా గ్రాడ్యుయేట్ కు ఉన్నన్ని అవకాశాలు మరే గ్రాడ్యుయేట్ కు లేవని తెలిపారు.

తమ లోఉన్న స్కిల్ ను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్భోదించారు.మరో

ముఖ్య అతిది ప్రో. లక్ష్మీ పతి రాజు మాట్లాడుతూ డి ఎస్ ఎన్ ఎల్ యు విద్యా ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ లో ను ఇండియా టుడే ర్యాంకింగుల 28 మరియు9 ర్యాంకింగ్ లోను ఉందని, భవిష్యత్తులో వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాష్ నాయకత్వం లో మరిన్ని మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులను అభినందించారు.అనంతరం అకడమిక్ లోను స్పోర్ట్స్ లోను ప్రధమ స్థానాలు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ ల ను అందజేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.కె. మధుసూదన్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవి సమయం

### 'నా పల్లె'

ఒకనాటి నా పల్లె
ఎర్రబస్సు దిగి పల్లెకు పోతుంటే
పచ్చని జొన్నచేల మధ్య మంచెకావల్లు
దారి పొడుగునా ఆప్యాయంగా పలకరింపులు
మామిడి, పూలతోటలమాటున పక్షుల కిలకిలలు
తంగేడు గుమ్మడి పూలబతుకమ్మ ఆటలు
ఏ గుడిసె ముందు నిలబడినా
సేద తీర్చుకోమని చల్లని మజ్జిగ ఇచ్చిన అక్కలు
పట్నంలో ఏం చేస్తున్నావురా అంటూ
ఆప్యాయంగా చేతిని నిమిరిన అమ్మలు
నేడు అవి అన్ని కానరాకుండా పోయాయి
గుడిసెల స్థానంలో భవంతులు
గుడిసెలలో జనం సుదూర ప్రాంతాలకు వలసలు
రోగాలతో చెట్ల క్రింద మూలుగుతున్న ముదుసలులు
భవంతులతో టి.విలకు అతుక్కుపోయిన కొందరు
తండ్రి కొడుకులతో మాట్లాడలేని బిజిబిజి
తమ్సుఅప్‌ల రసకేళీ బ్రాంది బీర్ల దుకాణాలు
ఇంటర్‌నెట్‌లో చాటింగ్‌లు
పేదల సమాధులపై పెద్దల విహార కేళి
పల్లె మారింది పల్లె సంస్కృతి మారింది


... కవితా రచన
తుంపాల శ్రీరామమూర్తి

## పంచాంగం

| మాసం : ఫాల్గుణ; తిథి : అష్టమి ఉ. 7.37 నవమి తె. 5.37 శ్రవణం రా. 8.45 రా.వ. 12.34ల 2.05 | ఆదివారం 24-04-2022 |
|---|---|

a **మేషం :** వాదోపవాదాలకు దూరంగా ఉండటం మంచిది. నిరుద్యోగులకు ఒక ప్రకటన కొత్త ఉత్సాహం కలిగిస్తుంది. స్త్రీలకు ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆర్థిక స్థితి మెరుగుపడటంతోపాటు రుణ విముక్తులు అవుతారు. b **వృషభం :** వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకం. స్త్రీలకు వస్త్రములు, అలంకరణలు, విలాస వస్తువుల పట్ల ఆకర్షణ పెరుగుతుంది. వాణిజ్య ఒప్పందాలు, స్థిరచరాస్తుల లావాదేవీల్లో ఏకాగ్రత వహించండి. గత కొంతకాలంగా మీరు అనుభవిస్తున్న ఒత్తిళ్లు, చికాకులు క్రమంగా తొలగిపోతాయి. c **మిథునం :** ఉద్యోగస్తుల సమర్థతకు మంచి గుర్తింపు లభిస్తుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థులకు ధ్యేయంపట్ల ఏకాగ్రత చాలా అవసరం. d **కర్కాటకం:** అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. లీజు, ఏజెన్సీ, స్థిరాస్తుల కొనుగోళ్ల విషయంలో తొందరపాటుతనం కూడదు. దంపతుల మధ్య కలహాలు తలెత్తే ఆస్కారం ఉంది. ఏజెంట్లు, మార్కెటింగ్ రంగాల వారి టార్గెట్లు పూర్తి కాగలవు. సేవ, సాంఘిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. దేవాల యాలను దర్శిస్తారు. e **సింహం:** కుటుంబ సమస్యలు తీరి, ఆర్థిక పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు సంభవిస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో మార్పు వస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకరిస్తారు. తలపెట్టిన పనులు కొంత ఆలస్యంగానైనా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యే సూచన లున్నాయి. f **కన్య:** ఆస్తి వ్యవ హారాల్లో ముఖ్యుల ప్రతిపాదనల్ని వ్యతిరేకిస్తారు. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు చేపడతారు. ఉద్యోగస్తులకు తోటివారితో సమస్యలు తలెత్తుతాయి. నిరుద్యోగ యత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. ప్రైవేటు సంస్థలలోని వారికి నిరుత్సాహం కలిగి స్తుంది. g **తుల:** ఆర్థిక లావాదేవీలు, కీలకమైన వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్త్రీలకు చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. నిత్యా వసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసిరాగలదు. కుటుంబ సౌఖ్యం, ఆత్మీయులతో వినోదాలు వంటి శుభ పరిణామాలుంటాయి. h **వృశ్చికం:** స్త్రీల మాటకు వ్యతిరేకత ఎదురవుతుంది. విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతారు. ఉద్యోగయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసు కోవలసి ఉంటుంది. దూరపు బంధువుల నుంచి బహుమతులను అందుకుంటారు. చేతి వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. i **ధనుస్సు:** స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగు తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది. నూతన పెట్టుబడులు, టెండర్లు అనుకూలిస్తాయి. j **మకరం:** విద్యార్థులు నిరంతర కృషివల్ల అభివృద్ధి పొందుతారు. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. ఆస్తి వ్యవహారాలకు సంబంధించి సోదరులతో ఒక అవ గాహనకు వస్తారు. వృత్తుల వారికి, ఏజెంట్లు, బ్రోకర్ల శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. గృహ నిర్మాణాలు, మరమ్మత్తులు అనుకూలిస్తాయి. k **కుంభం:** రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపులవల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. ప్రింటింగ్, బైండింగ్ పనివారలకు మందకొడిగా ఉంటుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారాలలో ఏకాగ్రత అవసరం. ఉద్యోగస్తుల కార్యదీక్ష, L **మీనం:** దైవదీక్షలు, సామాజిక సేవలపట్ల ఆసక్తి పెరుగుతుంది. వృత్తుల వారికి అన్ని విధాలా కలసి రాగలదు.

# సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. త్రేతాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



# మన ఆరోగ్యానికి మేలు చేసే మెంతులు ఎప్పుడు తినాలో తెలుసా?



మెంతికూర లేదా మెంతి గింజలు ఆహారంలో తరచూ వాడటం వల్ల రుచితో పాటు అనేక సమస్యలు తొలగిపోతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మధుమేహాన్ని నియంత్రించడంలో, మలబద్ధకం తగ్గించడంలో, చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా మెంతులు ఎంతో మేలు చేస్తాయి. ప్రోటీన్, కాల్షియం, ఐరన్, ఫైబర్ వంటి పోషకాలు మెంతికూరలో లభిస్తాయి.

మెంతి తింటే మీకు ఇవి ప్రయోజనాలు

- మెంతులు లేదా మెంతికూర తరచుగా తినడం వల్ల మధుమేహం నియంత్రణలోకి వస్తుంది.
- ఇది జుట్టు రాలడం, నెరిసిన జుట్టును తగ్గిస్తుంది. రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది.
- దగ్గు, ఉబ్బసం, ఊపిరితిత్తుల్లో ద్రవాలు, శ్లేష్మం గడ్డ కట్టడం, ఊబకాయం వంటి కఫ వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
- పక్షవాతం, మలబద్ధకం, కడుపు నొప్పి, ఉబ్బరం తగ్గించడంలో మెంతి దివ్యౌషధంగా పనిచేస్తుంది.

ఎవరు వాడకూడదు....

ముక్కు సంబంధిత రక్తస్రావ వ్యాధులతో బాధపడుతున్న వారు...

హెవీ పీరియడ్స్ వంటి రక్తస్రావ సమస్యలతో బాధపడుతున్నవారు...

ఇటువంటి రుగ్మతలతో బాధపడేవారు ముఖ్యంగా ఎండాకాలంలో మెంతులను తినకూడదు.

ఎలా వాడచ్చు...

- 1-2 టేబుల్ స్పూన్ల మెంతి గింజలు రాత్రిపూట నానబెట్టి, ఉదయాన్నే తినండి. లేదా టీ లాగా కూడా తాగొచ్చు.
- భోజనానికి ముందు లేదా రాత్రిపూట గోరువెచ్చని పాలు లేదా నీటితో ఒక స్పూన్ మెంతి పొడిని రోజుకి రెండుసార్లు తీసుకోండి.
- మెంతులను పేస్ట్ లా చేసి.. అందులో పెరుగు/కలబంద జెల్/నీటిలో కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేయడం వల్ల చుండ్రు, జుట్టు రాలడం, నెరిసిన జుట్టు వంటి సమస్యలు మటుమాయమవుతాయి.
- రోజ్‌వాటర్‌తో తయారు చేసిన మెంతికూర పేస్ట్‌ని ముఖంపై సున్నితంగా మర్దన చేయడం వల్ల డార్క్ సర్కిల్స్, మొటిమలు, మొటిమల మచ్చలు, ముడతలు తొలగిపోతాయి. అయితే, వీటిని ఫాలో అయ్యే ముందు ప్రతి ఒక్కరు కూడా తమ ఆయుర్వేదిక్ డాక్టర్ ని సంప్రదించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.


# బ్లాక్‌హెడ్స్ ఇంట్లోనే సులభంగా దూరం చేసుకోవచ్చు..



ఆయిల్ స్కిన్ ఉన్న వారికి మొటిమలు, బ్లాక్‌హెడ్స్ సమస్య చాలా ఇబ్బంది పెడుతుంది. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించుకోవడానికి చాలామంది రకరకాల ప్రయత్నాలు చేసి విఫలమవుతుంటారు. బ్లాక్‌హెడ్స్ ఎక్కువగా ముక్కు, బుగ్గలపై ఏర్పడుతుంటాయి. చర్మరంధ్రాలు తెరుచుకుని ఉన్నప్పుడు దుమ్ము చేరి ఈ బ్లాక్ హెడ్స్ తయారవుతుంటాయి. అయితే వీటిని ఇంట్లోనే సులభంగా దూరం చేసుకోవచ్చు. ఏం చేయాలంటే...

కావలసినవి: అరటిపండు ఒకటి, ఓట్స్ రెండు టేబుల్‌స్పూన్లు, తేనె ఒక టేబుల్‌స్పూన్.

తయారీ ఇలా: ముందుగా ఓట్స్‌ను మెత్తగా దంచి ఒక బౌల్‌లోకి తీసుకోవాలి. తరువాత అందులో తేనె, అరటిపండు గుజ్జు వేసి బాగా కలియబెట్టాలి.ఈ మిశ్రమాన్ని ముఖంపై రాసుకోవాలి. నెమ్మదిగా వేళ్లతో స్క్రబ్ చేయాలి. పది నిమిషాల తరువాత గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. చివరగా మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల బ్లాక్‌హెడ్స్ సమస్య ఇట్టే దూరమవుతుంది.ఓట్స్ మృతకణాలను తొలగించడంతో పాటు చర్మరంధ్రాల్లో ఉన్న దుమ్మును తొలగిస్తాయి. అంతేకాకుండా చర్మంలో ఉన్న అదనపు నూనెను ఓట్స్ గ్రహిస్తాయి. తేనె మాయిశ్చరైజింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఆయిల్ స్కిన్ ఉన్న వారికి ఇది పర్‌ఫెక్ట్‌గా పనిచేస్తుంది.



**క్లీన్సింగ్ :** ముఖాన్ని ఫేస్ వాష్‌తో లేదా ఫేస్ క్లెన్సర్‌తో కడుక్కోవాలి. గోరువెచ్చటి నీళ్లను ఉపయోగించాలి. తరువాత మెత్తటి టవల్‌తో తుడుచుకోవాలి. చర్మరంధ్రాలు శుభ్రపడాలంటే క్లీన్సింగ్ మిల్క్‌లో దూది అద్ది ముఖంపై తుడుచుకోవాలి.

# జీలకర్రను నీటిలో వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే తాగుతున్నారా.. అయితే



ఈ డిజిటల్ యుగంలో చాలా మందిని వేధిస్తున్న సమస్య అధిక బరువు.. పొట్ట, కొవ్వు. జీవనశైలితో పాటు ఆహారపుటలవాట్లు ఇందుకు కారణం. బరువు తగ్గి, నాజూకుగా అదే సమయంలో ఆరోగ్యంగా ఉండాలని ఎంతో మంది కోరుకుంటారు. ఎన్నెన్నో నియమ నిబంధనలు పెట్టుకుంటారు. కానీ ఆచరణ విషయం వచ్చేసరికి.. ఈ బిజీ లైఫ్‌లో మళ్లీ షరా మామూలే. అలాంటి వారు వ్యాయామాలతో పాటు ఈ చిన్న చిట్కాలు పాటించి చూడండి.



పాలు, తేనె: ప్రతి రాత్రి పడుకునే ముందు గ్లాసు వెచ్చని పాలలో 2 టీస్పూన్ల తేనె కలిపి తాగితే హాయిగా నిద్ర పట్టడంతోపాటు, శరీర జీవక్రియను పెంచుతుంది. అధిక కొవ్వును కరిగిస్తుంది.

వెల్లుల్లి: 2-3 వెల్లుల్లి గర్భాలను చితక్కొట్టాలి. దీనికి 2 టేబుల్ స్పూన్ల తేనె, గ్లాసు వెచ్చని నీరు కలిపి తాగాలి. ఇలా కొన్ని వారాలపాటు ఉదయాన్నే నిద్రలేచి ఖాళీ కడుపుతో తీసుకోవాలి.

పుదీనా: పుదీనా తీసుకోవడం జీర్ణవ్యవస్థ పనితీరును, జీవక్రియల వేగాన్నీ పెంచుతుంది. టీస్పూన్ పుదీనా రసంతో 2 టీస్పూన్ల తేనె కలిపి, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవాలి.



తులసి: తులసిని క్రమం తప్పకుండా తీసుకుంటే, జీర్ణవ్యవస్థకు మంచిది. టీస్పూన్ తేనెతో 2 టీస్పూన్ల తులసి రసం కలిపి, పొద్దున్నే తాగాలి. ఈ సహజ మార్గం స్థౌల్యాన్ని తగ్గిస్తుంది. వ్యాధి నిరోధకతను పెంచుతుంది.

నిమ్మ: ఒక గ్లాసు నీటిలో స్పూను నిమ్మరసం, దానికి రెండు టేబుల్ స్పూన్ల తేనె కలిపి ఉదయం నిద్ర లేచిన వెంటనే తాగాలి.







జీలకర్ర: టీస్పూన్ జీలకర్రను ఒక గ్లాసు నీటిలో వేసి రాత్రిపూట నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, నీరు మరిగించి, స్పూన్ తేనెతో కలిపి ఖాళీ కడుపుతో తాగాలి. మంచి ఫలితం కనిపిస్తుంది.వీటన్నింటితోపాటు జంక్ పుడ్స్‌కు వీడ్కోలు చెప్పడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం అవసరం.



అన్నింటికన్నా ముఖ్యంగా గుర్తుంచుకోవలసింది ఏమిటంటే, బరువు లేదా పొట్ట తగ్గడం అనేది కొద్ది రోజుల్లోనే జరిగిపోయే అద్భుతం కాదు. ఓపిగ్గా ప్రయత్నం చేస్తుండాలి.

# ముల్లంగితో లాభాలెన్నో...



ముల్లంగి భూమిలో పండుతుంది కాబట్టి దీన్ని రూట్ వెజిటబుల్ అంటారు. ఇది ఎక్కువగా శీతాకాలంలో లభిస్తుంది. ముల్లంగి వాసన కొందరికి అంతగా నచ్చదు. కాస్త వగరుగా, ఘాటుగా ఉండే ముల్లంగి ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలుస్తుంది. ఇందులో మేలుచేసే ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని మన రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకుంటే చక్కని ఆరోగ్యం మన సొంతమవుతుంది.

కామెర్లు : ముల్లంగి కాలేయంను మంచి కండిషన్‌లో ఉంచుతుంది. శరీరంలోని రక్తాన్ని శుభ్రం చేస్తుంది. అలాగే ఎర్ర రక్తకణాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తుంది. ముల్లంగి ఆకులను కామెర్ల నివారణకు ఉపయోగిస్తారు.

మొలలు : ముల్లంగికి శరీరంలోని చెడు పదార్థాలను బయటకు పంపే గుణాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మొలల నివారణకు బాగా సహాయపడుతుంది.

మూత్ర సంబంధిత వ్యాధులు : ముల్లంగిలో ఉండే డ్యూరెటిక్ శరీరంలో మూత్రం ఉత్పత్తి చేయడానికి సహాయ పడుతుంది. శరీరంలో ఏర్పడే మలినాలను తొలగించడానికి, మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్‌ను తగ్గించడానికి, మూత్రవిసర్జన సమయంలో ఏర్పడే మంటను నివారించడానికి ఉపయోగపడుతుంది. ముల్లంగిని తరచూ తీసుకోవడం వల్ల కిడ్నీలు, యూరినరీ సిస్టమ్ ఇన్ఫెక్షన్ బారిన పడకుండా కాపాడుతుంది.

క్యాన్సర్ : ముల్లంగిని రోజూ తీసుకోవడం వలన కోలన్ క్యాన్సర్, జీర్ణాశయ క్యాన్సర్, కిడ్నీ కాన్సర్, ఓరల్ క్యాన్సర్‌ను రాకుండా కాపాడుతుంది.

కిడ్నీ : ముల్లంగి మూత్రపిండాల వ్యాధు లను నియంత్రిస్తుంది. ఎందుకంటే దీనిలో ఉండే ఔషధ గుణాలు మన శరీరంలోని చెడు పదార్థాలను తొలగించడానికి, రక్తాన్ని శుభ్రపరచడానికి, మూత్రపిండాలు సక్రమంగా పనిచేసేందుకు సహాయపడతాయి.

జ్వరం : ముల్లంగి శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ముల్లంగి రసంలో కొద్దిగా ఉప్పు కలిపి తాగడం వల్ల జ్వరానికి కారణమయ్యే లక్షణాలతో పోరాడి, జ్వరాన్ని తగ్గిస్తుంది.

శ్వాస సంబంధ సమస్యలు : ముల్లంగి శ్వాస సంబంధిత సమస్యలను నివారిస్తుంది. ముఖ్యంగా ముక్కు, గొంతు, శ్వాసనాళంతో పాటు ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు, దగ్గు, అలర్జీ మరియు కొన్ని ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే సమస్యలను నివారిస్తుంది. శ్వాసనాళం బాగా పనిచేసేలా చేస్తుంది.

# మే 6న అశోకవనంలో అర్జున్ కళ్యాణం చిత్రం విడుదల...



పూర్తి కుటుంబ కథ చిత్రంగా గా అశోకవనంలో అర్జున కళ్యాణం చిత్రం నిర్మితమైందని చిత్ర హీరో విశ్వక్ షేన్ అన్నారు. చిత్రం ప్రమోషనలో భాగంగా నగరంలోని హొటల్ లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరో విశ్వక్ షేన్ మాట్లాడుతూ విద్యాసాగర్ చింతా ఎంతో అద్భుతంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహించారన్నారు. వివాహ వయసు దాటేసిన యువకుడు ని వివాహం చేసుకోమని కుటుంబ సమేతంగా ఒత్తిడి చేస్తుండడంతో హీరో పడే పాట్లు ఈచిత్రంలో వినోదాత్మకంగా చూపమన్నారు. లేట్ మేరేజ్ పాట్లు ఎలా ఉంటాయి,

సమాజం ఏ విధంగా చూస్తుందో ఈ చిత్రంలో చూడొచ్చు అన్నారు. వయసు దాటేస్తూ శరీర ఆకృతి మారిపోతూ వివాహం చేసుకోవాలంటూ ఒత్తిడి పెరగడంతో హీరో ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరించాడు అనేది ఎంతో హాస్య భరితంగా రూపొందించారు అన్నారు. ప్రతి సన్నివేశం ఎంతో వినోదాత్మకంగా గా ప్రేక్షకులను రంజింప చేస్తుందని చెప్పారు. ఈ చిత్రంలోనూ పాటలకు విశేష స్పందన వచ్చిందన్నారు హీరోయిన్ రుక్సార్ దిలాన్ చాలా అద్భుతంగా నటించన అన్నారు. భోగవల్లి బాపినీడు సుధీర్ ఎడరా నిర్మాతగా వ్యవహరించగా రవికిరణ్ కోల కథను అందించారన్నారు . జై క్రిష్ సంగీతం అందించగా పవన్ సినిమా ఫొటోగ్రాఫర్ గా వ్యవహరించారు. మే 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని వీక్షించాలని కోరారు.

# ఆశ్చర్యానికి గురిచేసే 'బాయిలింగ్ రివర్'





ప్రపంచంలో ఎన్నో వింతలు, విచిత్రాలను చూస్తుంటాం. అందులో కొన్ని మనం కళ్లారా చూసినా కూడా నమ్మలేని పరిస్థితి. కొన్ని ప్రాంతాలు ఎంతో అద్భుతంగా ఉంటాయి.. ఆహ్లాదంగా ఉంటాయి.. మరికొన్ని ప్రాంతాలు భయంకరంగా.. చూస్తేనే గుండె ఆగిపోయేంత భయాన్ని కలిగిస్తాయి. అయితే ఈ నది గురించి వింటే నిజంగా ఆశ్చర్యపోతారు. సాధారణంగా నదులు ప్రశాంతంగా చల్లగా ఉంటాయి.. కానీ అక్కడ నది మాత్రం ఎప్పుడూ పొగలు కక్కుతూ వేటడి వేడిగా ఉంటుంది. ఆ విశేషాలు తెలుసుకుందాం. ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం నదులు. ప్రపంచ వ్యాప్తంగా చిన్న, పెద్ద అనేక నదులున్నాయి. నదుల ఒడ్డున అనేక ప్రఖ్యాత నగరాలు.. ప్రముఖ క్షేత్రాలు వెలిశాయి. ఎక్కడ నీరు సమృద్ధిగా లభిస్తుందో.. అక్కడ నాగరికత వెల్లువిరుస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇక నదులు.. వాటి సోయగాలు మనిషికి ఎప్పుడూ ఆనందం కలిగిస్తాయి. కెనడా ప్రపంచంలోనే అత్యధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలనూ తలదన్నేలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది. అదేంటంటే ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూ ఉండటమే. దీన్నే 'బాయిలింగ్ రివర్' అంటారు. అయితే ఈ విచిత్రమైన బాయిలింగ్ నది అమెరికాలోని అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో 'మయంటుయాకు' ప్రాంతంలో శాస్త్రవేత్తలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ నది అడవి మధ్యన ఉంటుంది. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూ ఉంటుంది. ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం. నీరు ఇంత వేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్నిపర్వతం ఉండి ఉంటుందని శాస్త్రజ్ఞుల అంచనా..! ప్రపంచంలో చాలా ప్రమాదకరమైన, భయానక నదులు అనేకం ఉన్నాయి. కానీ, అమెజాన్ అడవిలోని ఈ నదిలో నీరు ఎప్పుడూ మరుగుతూనే ఉంటాయి. ఈ నదిని మరిగే నది (బాయిలింగ్ రివర్) అని పిలుస్తుంటారు. శాస్త్రవేత్తలు కూడా ఈ నదిని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నదిలోని నీరు ఇలా మరగడానికి గల కారణమేంటో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అధికారిక సమాచారం ప్రకారం.. ఈ బాయిలింగ్ రివర్‌ని 2011లో ఆండ్రీ రౌజో కనుగొన్నారు. ఈ నదిని కనుగొనడానికి ఆండ్రీ చాలా కష్టపడ్డాడు. 200 డిగ్రీల ఫారెన్‌హీట్ టెంపరేచర్ కలిగిన ఈ నది పొడవు 6.4 కిలోమీటర్లు, వెడల్పు 82 అడుగులు, 20 అడుగుల లోతు ఉంటుంది. ఈ నదిలోని వాటర్‌తో గుడ్లు, రైస్, ఇతర ఆహార పదార్థాలను క్షణాల్లో ఉడకబెట్టవచ్చు. అలాగే.. ఎవరైనా పొరపాటున అందులో పడినట్లయితే.. ప్రాణాలు కోల్పోవడం ఖాయం అని ఈ నదిని పరిశీలించిన శాస్త్రవేత్తలు చెబుతున్నారు.మరిగే నదిని కనుగొన్న వ్యక్తి దీనికి గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించాడు. 'నేను చిన్నగా ఉన్నప్పుడు మా తాత మరిగే నది కథను తరచుగా చెబుతుండేవాడు. అలా ఆ నది గురించి తెలుసుకోవాలని మనసులో బలంగా నిశ్చయించుకున్నాను. నాతో పాటే నదిని తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగి, పెద్దదయ్యింది. ఆ నది ఎలా ఉంటుంది? ఎక్కడ ఉంటుంది? అని తెలుసుకోవాలనే తపన ఎక్కువైంది. ఎలాగైనా ఆ నదిని కనుగొనాలని ఫిక్స్ అయ్యాను. ఈ నది గురించి చాలా మందిని ఆరా తీశాను. పీహెచ్‌డీ చదువుతున్న సమయంలో అమెజాన్ అడవికి వెళ్లాలని నిర్ణయించుకున్నా. అలా అమెజాన్ అడవిలో మరిగే నదిని కనుగొనేందుకు వేట సాగింది.. చివరికి 2011లో నా లక్ష్యాన్ని చేరుకున్నాను' అని ఆండ్రీ తెలిపాడు. 'చివరికి మరిగే నదిని ప్రపంచానికి పరిచయం చేశాను' అన్నాడు ఆండ్రీ. అయితే, ఈ నదిలో నీరు 24 గంటలూ మరగడానికి గల కారణాలేంటనేది ఇప్పటికీ తెలియరాలేదు. దాని రహస్యమేంటో తెలుసుకునేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. వాస్తవానికి ఉష్ణ బిలాలు ఉంటాయనేది మనందరికీ తెలిసిందే.

# మంత్రి రోజాకు స్వరూపానందేంద్ర ఆశీస్సులు

## - విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన మంత్రి
## - రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు
## - టెంపుల్ టూరిజంను ప్రవేశపెడతామన్న రోజా



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకోవడానికి ఆమె శనివారం విశాఖకు వచ్చారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా చినముషిడివాడలోని పీఠం ప్రాంగణానికి చేరుకున్నారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములను కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ప్రభుత్వం తనకు అప్పగించిన సాంస్కృతిక, పర్యాటక, యువజన సర్వీసుల శాఖలను విజయవంతంగా నిర్వహించేలా దీవించమని స్వాములను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగమ్మాయిగా ఆంధ్రుల సంస్కృతి, సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. హీరోయిన్‌గా విశాఖ ప్రాంతంలో తిరిగిన తాను మంత్రి హెూదాలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కష్టపడి పని చేస్తానని తెలిపారు. టెంపుల్ టూరిజం విధానాన్ని త్వరలో ప్రవేశపెడతామన్నారు. విశాఖకు వచ్చే పర్యాటకులు విశాఖ శారదాపీఠ ప్రాంగణానికి వస్తున్నారని, ఈ కారణంగా పీఠాన్ని అభివృద్ధి చేయదలచామని తెలిపారు. ప్రపంచ దేశాల్లో విశాఖ ఖ్యాతి మరింత ఇనుమడించేలా కృషి చేస్తానన్నారు. విశాఖ పరిసర పర్యాటక ప్రాంతాల్లో సౌకర్యాలను పెంచాల్సిన అవసరముందన్నారు. పర్యాటకంగా ఏపీని ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రతి జిల్లాపైనా షార్ట్ ఫిల్మ్ చిత్రీకరించి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడానికి నిర్ణయించినట్లు వివరించారు. మంత్రి రోజా వెంట పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తదితరులున్నారు.



# ప్రజల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

## - 14,24,25,26 వార్డుల వాలంటీర్లకు ప్రతిభా పురస్కారాలు అందజేత
## - నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు




సీతమ్మధార (విజయభాను న్యూస్): పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తూ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 24 వార్డు పరిధి నక్కవానిపాలెంలో వివేకానంద కల్యాణ మండపంలో 14 , 24 , 25 , 26 వ వార్డు లకు సంబంధించి జీవీఎంసీ జోన్ - 3 ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వాలంటర్స్ కు ప్రతిభా పురస్కారాల పంపిణీ వేడుకల్లో ముఖ్య అతిథిగా కె.కె రాజు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆయా వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకు ప్రతిభా పురస్కారాలను కె.కె రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ నిరుపేదలకు తక్షణ సహాయం అందే విధంగా ప్రభుత్వ పథకాలు ప్రజ ముంగిట చేరే విధంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయలను స్థాపించి రోజుల వ్యవధిలోనే పలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నిజాయితీగా నిష్పక్షపాతంగా ప్రజలకు అందించే విధంగా నిరుద్యోగ యువతీ యువకులను భాగస్వామ్యం చేస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థను స్థాపించడం జరిగింది అన్నారు.

2019 అక్టోబర్ రెండో తేదీన గ్రామ సచివాలయ వ్యవస్థను స్థాపించి నాటి నుండి నేటి వరకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నాయని అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలు సైతం సచివాలయాల సేవలను చూసి వారి రాష్ట్రాల్లో సచివాలయం స్థాపించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి మెరుగుపరిచిన నాడే నిజమైన అభివృద్ధిగా భావించిన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నేడు ఆ దిశగా కృషి చేస్తూ ముందుకు వెళు తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ - 3 కమిషనర్ శివప్రసాద్, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,సారిపిల్లి గోవింద్, ఏ.పి. డి పద్మా,సానబోయిన సురేష్,బి.రామిరెడ్డి,సిఓ లు, సచివాలయం సిబ్బంది పెద్ద సంఖ్యలో వాలంటియర్ లు పాల్గొన్నారు.



# ఢిల్లీ ఉపముఖ్యమంత్రికి గీతం స్వాగతం




సాగర్‌నగర్ : (విజయభాను న్యూస్) : ఢిల్లీ డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీష్ సిసోడియా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని శనివారం సందర్శించారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ కార్యదర్శి ఎమ్.భరద్వాజ, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, కేంపస్ లైఫ్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్ ఢిల్లీ ఉపముఖ్య మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైంజ్ మేకర్స్ పేరిట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తన జీవన ప్రయాణంలో పాత్రికేయుడుగా, సామాజిక కార్యకర్తగా, రాజకీయనాయుకుడిగా తన అనుభవాలను వివరించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఢిల్లీ ఉపముఖ్యమంత్రిని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ఘనంగా సన్మానించారు.





ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా సెల్వమణి ప్రమాణ స్వీకరం చేసి మొదటిసారిగా విశాఖపట్నం విచ్చేసిన మంత్రిని ఎయిర్ పోర్ట్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి.



శ్రీకాకుళం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమితులైన మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్నా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట రావు, విజయభాను దినపత్రిక బ్యూరో చీఫ్ చిన్నబాబు సనపల, విశాఖపట్నం వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ జాయింట్ సెక్రెటరీ చొక్కాకుల రామకృష్ణ, తదితరులు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com